# ఎక్కడబడితే అక్కడ కూర్చోకు...

## (జన్మభూమి గేయం)

పల్లవి : ఎక్కడబడితే అక్కడ కూర్చోకు
అరే ఒకటి రెండు
ఊరూ వాడా చెడగొట్టెయ్ మాకూ ..ఎక్కడ..

చరణం: ఇంటి ముందర - వీధి పొడవునా
ఇదే రకంగా చేశావంటే ..ఇంటి..
అంటు వ్యాధులే వచ్చి పడతవి
ఆరోగ్యానికి చిచ్చు పెడతవి ..ఎక్కడ..

చరణం: కృష్ణా పెన్నా - గోదావరి
తుంగభద్రా నాగావళి ..కృష్ణా..
నదుల ఒడ్డులు చెరువు గట్టులు
వంతెన పక్కన కాలువ గట్టులు
మరుగు దొడ్లుగా మార్చకండయా
పవిత్రతను దిగజార్చకండయా ..ఎక్కడ..

చరణం: చుట్టా బీడి - సిగరెట్ పీకలు
ఆరిపేసిన అగ్గి పుల్లలు ..చుట్టా..
చెత్త కుండిలో పడేయండయా
కొత్త అందమే వచ్చేనయ్యా
ఎక్కడికక్కడ ......
ఎక్కడి కక్కడ చెత్త పడేయొద్దు
నీ ఇంట్లో చెత్తతో ఊరూ వాడా రోగం తేవద్దు ..ఎక్కడి..

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

చరణం: జరదా కిళ్ళీ – కారా కిళ్ళీ
పాను పరాగు నమిలి నమిలి ..జరదా..
గోడల మీద రోడ్డుల మీద
బాధ్యత లేక ఉమ్మబోకయా
ఊరు అందమే పాడవుతుంది
దేశ ప్రగతికే చేటవుతుంది
ఎక్కడబడితే ......
ఎక్కడబడితే అక్కడ ఉమ్మేయకు
నీ పాను పరాగుకు శుభ్రంగున్నది చెడగొట్టేయ్ మాకు ..ఎక్కడి..

చరణం: మన ఇళ్ళలో – మరుగు దొడ్డిని
తప్పని సరిగా కట్టుకొందము ..మన..
వీధిలో ఉన్న మరుగుదొడ్లను
పరిశుభ్రంగా వాడుకొందము
మురికి అన్నది లేకపోతే ఇక
ఈగలు దోమలు ముసరవండయా
ఇళ్ళు ఒళ్ళు వీధి ఊరూ
అద్దం లాగా చూసుకొందము
చక్కగ మనమూ ......
చక్కగ మనమూ సమస్య తీర్చేద్దాం
మన ఇళ్ళు ఊరూ పరిశుభ్రంగా తీరిచి దిద్దేద్దాం ..చక్కగ..

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com